భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL
30, జనవరి 2026, శుక్రవారం
భారత్ సమాచార్

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా: సూగూరు శ్రీనివాసులు



**భారత్ సమాచార్, వనపర్తి జిల్లా:** మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ, వనపర్తి రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పట్టణంలోని 26వ వార్డు (టీచర్స్ కాలనీ) బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా విద్యావంతుడు, నిరంతరం ప్రజా సేవలో ఉండే సూగూరు శ్రీనివాసులు పేరును పార్టీ హైకమాండ్ అధికారికంగా ప్రకటించింది. ఎంపికలో ప్రజాభిప్రాయమే ప్రాతిపదిక గత కొన్నేళ్లుగా వార్డులోని సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్న శ్రీనివాసులు పనితీరును గుర్తించిన పార్టీ నాయకత్వం, ఈ నిర్ణయం తీసుకుంది.

టీచర్స్ కాలనీ వంటి విద్యావంతులు ఉన్న ప్రాంతంలో, సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని బరిలోకి దింపడం ద్వారా విజయం తథ్యమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## వార్డు కోసం ప్రధాన లక్ష్యాలు:

టీచర్స్ కాలనీ సమగ్ర అభివృద్ధి: వార్డులోని డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం మరియు అంతర్గత రోడ్ల నిర్మాణం.

మౌలిక సదుపాయాలు: నిరంతర మంచినీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.

పచ్చదనం – పరిశుభ్రత: వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేలా పార్కుల అభివృద్ధి మరియు పారిశుధ్య నిర్వహణ.

"నాపై నమ్మకంతో 26వ వార్డు బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, నాయకులకు కృతజ్ఞతలు. టీచర్స్ కాలనీ అభివృద్ధి కోసం, మీ బిడ్డగా, మీ ప్రతినిధిగా అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను." అని సూగూరు శ్రీనివాసులు స్పష్టం చేశారు.

© 2026 Bharath Samachar